News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :167 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పరిగిలో కాంగ్రెస్
# పాదయాత్ర..

**ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ వెంట నడిచిన కాంగ్రెస్ శ్రేణులు**



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం గురువారం (జులై 31) పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్

వివరాలు 2లో..



# రేషన్ కార్డుల కోసం నిరీక్షణ..!

- డి సి ఎస్ ఓ కార్యాలయం అలసత్వం వెనుక మతలబ్ ఏంటి
- డి సి ఎస్ ఓ కార్యాలయంలో అప్రూవల్ కావాలంటే చేతులు తడపాల్సిందేన..?.
- మండలంలో రేషన్ కార్డుల పరిశీలన వేగవంతం.
- డి సి ఎస్ ఓ కార్యాలయంలో పెండింగ్ ఉండటంతో ప్రజల ఆందోళన.

**సీకే న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు/పాలేరు /జులై 31** :ఆరు గ్యారెంటీల్లో భాగంగా అర్హులైన పేదలకు అందజేస్తామన్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా.. కొత్త రేషన్ కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వలేదు.వేలాది మంది ఎదురు చూస్తున్నా రేషన్ కార్డుల పంపిణీ ప్రహసనంగా మారింది.తిరుమలాయపాలెం మండలంలోని 42 గ్రామాలలో రేషన్ కార్డు కొరకు ప్రజాపాలన, మీ సేవల ద్వారా అప్లై చేసినటువంటి రేషన్ కార్డులను ప్రస్తుతం 700కు పైగా డిసిఎస్ఓ కు అప్రూవల్ పంపించినప్పటికీ అప్రూవల్ ప్రక్రియ ఆపరేటర్లు లేక నత్త నడకన కొనసాగుతున్నది.అలాగే ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రజా పాలన ద్వారా ఎంపికైన కార్డుల వరకే అప్రూవల్ చేసి చేతులు దులుపుకున్నారని, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డుల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరుగుతూ రేషన్ కార్డులు 360 డిగ్రీస్ తో ఎంక్వయిరీ చేసి అప్రూవల్ చేస్తున్నప్పటికీ డి సి ఎస్ ఓనుంచి రేషన్ కార్డులు అప్రూవల్ కాకపోవడంతో జిల్లా పౌరసరఫరాల కార్యాలయం తిరుగుతున్నామని

వివరాలు 2లో..

# సిగాచీ పరిశ్రమ పేలుడు..
## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు చేసిన కె. బాబురావు
- మృతుల కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని పిటిషన్
- పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న పిటిషనర్



సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై కె. బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిగాచీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే పేలుడు సంభవించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో 54 మంది మృతి చెందగా, 28 మంది గాయపడ్డారని, మరో 8 మంది ఆచూకీ లభ్యం కావడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. మృతుల ఆచూకీ లేని కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటివరకు చెల్లించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేలుడుకు

వివరాలు 2లో..

## శ్రీవారి ఆలయం ముందు రీల్స్ చేస్తే కఠిన చర్యలు...
# టీటీడీ వార్నింగ్

- కొంతకాలంగా తిరుమల శ్రీవారి ఆలయం వద్ద రీల్స్ చిత్రీకరిస్తున్న వైనం
- తీవ్రంగా పరిగణిస్తున్న టీటీడీ
- తిరుమల ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..



# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది... సిద్ధంకండి



- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్
- తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్

పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని

వివరాలు 2లో..

## జగన్ నెల్లూరు పర్యటనపై
# హోంమంత్రి అనిత స్పందన

- నెల్లూరు వచ్చిన జగన్
- పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం
- బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ



వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా

వివరాలు 2లో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..
# ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

**ఎర్రవెల్లిలోని తన నివాసంలో సమావేశమైన ముఖ్యమంత్రి**

**మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు**

**సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

**సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్**

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ 'ఎక్స్' వేదికగా స్పందించింది. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేసింది. తెలంగాణలో ఉప ఎన్నికలు అనివార్యం కానున్నాయని పేర్కొంది.



## జగన్ పర్యటనలో తొక్కిసలాట..
# కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు

- నెల్లూరు వచ్చిన జగన్
- నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి పరామర్శ
- జగన్ రాకతో ఒక్కసారిగా తోసుకువచ్చిన కార్యకర్తలు




వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనకు రావడం తెలిసిందే. ఆయన వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని పరామ ర్శించేందుకు వెళ్లే క్రమంలో భారీ తోపులాట జరిగింది. ఈ ఘటనలో మాలకొండయ్య అనే కానిస్టేబుల్ గాయపడ్డారు. ఆయనకు చేయి విరిగినట్టు తెలిసిందే. దాంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఓ సీఐ కూడా కిందపడిపోయారు. జగన్... ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి వెళుతున్న సమయంలో

వివరాలు 2లో..


# రేషన్ కార్డుల కోసం నిరీక్షణ..!

- మొదటి పేజీ తరువాయి

వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు అప్రూవల్ కావాలంటే సంబంధిత అధికారులకు "అమ్యామ్యాలు" ముట్ట చెప్పాల్సిందేన అని ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లేకపోతే అప్రూవల్ కాకపోవడం వెనక ఏదైనా మతలబు ఉన్నదా..! మంత్రి పర్యటన ముందే రేషన్ కార్డులు అప్రూవల్ చేస్తారా అనే సందేహాలు లేకపోలేదు. ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ప్రభుత్వం అందజేసే రేషన్ కార్డుల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకం అమలుకు రేషన్ కార్డునే ప్రామాణికం చేయడంతో అర్హులైన వేలాది మంది పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రెండు సార్లు దరఖాస్తులను స్వీకరించింది. డి సి ఎస్ ఓ కార్యాలయంలో పెండింగ్ ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే సిలిండర్ వంటి పథకాలన్నింటికీ రేషన్ కార్డే ఆధారం కావడంతో ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోలేక నష్టపోతున్నామని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు లేకుండా కనీసం ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని పొందలేని పరిస్థితి నెలకున్నదని వాపోతున్నారు. ఇప్పటికైనా సర్వేల పేరిట కాలయాపన చేయకుండా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బెంగళూరులో జర్మన్ కంటెంట్ క్రియేటర్ అరెస్ట్..నడిరోడ్డుపై ఇలా చేస్తే ఊరుకుంటారా?

సోషల్ మీడియా ప్రపంచం రోజురోజుకు విస్తరిస్తోంది. ఫాలోవర్స్, లైక్స్, షేర్ లను సంపాదించేందుకు కంటెంట్ క్రియేటర్స్ రకరకాలుగా ప్రయత్నిస్తున్నారు. తమ కంటెంట్ వైరల్ అయ్యేందుకు దారుణంగా వింత ప్రయోగాలు చేస్తున్నారు.వీటిలో కొన్ని క్రిటయేర్లకు ప్రమాదాలు తెచ్చిపెడుతుంటే..మరి కొన్ని జనజీవనానికి అడ్డంకిగా మారుతున్నాయి. జర్మన్ కు చెందిన ఓ కంటెంట్ క్రియేటర్ కూడా రీల్స్ చేస్తూ, తన ప్రతిభనుచాటుకునే క్రమంలో వీధుల్లో నానా రభస చేశాడు. పోలీసులు ఊరుకుంటారా.. ఆ యూట్యూబర్ ను ఏం చేశారో చూడండి..



బెంగళూరు ప్రముఖ జర్మన్ టిక్ టాకర్ నోయెల్ రాబిన్సన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇండియన్ చట్టాలను ఉల్లంఘించి నడిరోడ్డుపై చేసిన పనికి అతనితోపాటు మరో యూట్యూబర్ ను బంధించారు. ఎప్పుడూ రద్దీగా ఉంటే బెంగళూరు వీధుల్లో వీరు చేసిన దానికి పోలీసులు ఫైన్ కూడా వేశారు. రాబిన్సన్ ,మరో యూట్యూబర్ కలిసి బెంగళూరు వీధుల్లో డ్యాన్సులు చేశారు.. రాబిన్సన్ డ్యాన్స్ చూసేందుకు జనం బాగా గుమికూడారు..దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇండియన్ పంచకట్టులో ఉన్న రాబిన్సన్ డ్యాన్స్ అదరగొట్టాడు. చూసేవారిని బాగా ఆకట్టుకున్నాడు. అంతా బాగానే ఉంది కానీ.. నడిరోడ్డుపై ఈ ప్రదర్శనలు ఏంటీ బాబూ అంటూ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ట్రాఫిక్ క్లియర్ చేసి రాబిన్సన్ ను అతని ఫ్రెండ్ ను కార్లో ఎక్కించారు. ఓ అర్థగంట తర్వాత కొద్దిపాటి ఫైన్ వేసి వారిని విడిచిపెట్టారు.

ఈ సంఘటనకు సంబంధించిన వీడియో రాబిన్సన్ తన ఇన్ స్టా గ్రామ్ బ్లాగ్ లో బుధవారం(జూలై30) షేర్ చేశారు. నన్ను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం ఇదే మొదటిసారి..నన్ను జైలుకు పంపుతారని భయపడ్డాను కానీ అదృష్టవశాత్తూ అంతా బాగానే ఉంది.నేను సురక్షితంగా ఉన్నాను.నేను భారతదేశాన్ని ప్రేమిస్తున్నాను" అని పోస్ట్ చేసిన వీడియోకు రాబిన్స్ క్యాప్షన్ ఇచ్చారు.రాబిన్సన్.. ఇన్‌స్టాగ్రామ్‌లో 11 మిలియన్లకు పైగా కంటెంట్ క్రియేటర్. అతని డ్యాన్స్ వీడియోలు బాగా పాపులర్ అయ్యాయి. అతని డ్యాన్స్ వీడియోలు ఇంటర్నెట్‌లో చాలా ఫేమస్ అయ్యాయి. ఇటీవల ఇండియా టూర్ వచ్చిన రాబిన్సన్ ఎలాంటి పర్మిషన్ లేకుండా బెంగళూరు వీధుల్లో డ్యాన్స్ ప్రదర్శన చేయడంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేయలేదుగానీ.. రెండు డాలర్ల జరిమానాతో తర్వాత విడుదల చేయడంతో రాబిన్సన్ సంతోషం వ్యక్తం చేశారు.

# 'ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు'... నెల్లూరులో జగన్ నిప్పులు!



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. నెల్లూరు టూర్ ఏపీ రాజకీయాల్లో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఈ పర్యటన సందర్భంగా... హెలిప్యాడ్ వద్ద వైఎస్ జగన్ కు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో.. నెల్లూరు జైలులో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని.. మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించారు.అవును... నెల్లూరు జిల్లాలో జగన్ పర్యటన సంచలనంగా మారింది. మాజీ ముఖ్యమంత్రిగా ఆయనకు తగిన భద్రతను కల్పించాలంటే తక్కువ మందితోనే ఆయన టూర్ చేయాలని పోలీసులు ఆదేశించారు. ఇందులో భాగంగా... హెలిపాడ్ వద్దకు పది మంది, ములాఖత్ వద్ద ముగ్గురు మాత్రమే రావాలని ఆంక్షలు పెట్టారు! కట్ చేస్తే... మిగిలిన చోట్ల వేల మంది రోడ్లపైకి వచ్చారు. అనంతరం మాట్లాడిన జగన్... సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం.. ఎమర్జెన్సీ!:**

ఈ సందర్భంగా ప్రసంగించిన జగన్... ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. ఫలితంగా నేడు రాష్ట్రంలో పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని జగన్ అన్నారు. తాను తన పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటని ప్రశ్నించిన ఆయన... తన పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయని విమర్శించారు.

**"నా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం":**

ఇదే సమయంలో... తన పర్యటన సందర్భంగా నెల్లూరులో 2 వేల మంది పోలీసులు తిష్ట వేశారని చెప్పిన జగన్... వాళ్లంతా తన సెక్యూరిటీ కోసం కాదని, తన కోసం వచ్చే జనాల్ని అడ్డుకోవటం కోసం ఉన్నారని మండిపడ్డారు. చంద్రబాబు తన పాలన చూసి తానే భయపడుతున్నారని.. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను వెన్నుపోటు పొడిచారని.. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారని విమర్శించారు.

**మనిషి నచ్చకపోతే చంపేస్తారా..?:**

ఈ సందర్భంగా... ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారని.. 80 మందిని పంపి దాడి చేయించారని.. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి, ఫర్నీచర్ ధ్వంసం చేశారని.. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారని జగన్ అన్నారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది కానీ.. ఆయన ఉండి ఉంటే చంపేసేవారేమో అని అన్నారు. మనిషి నచ్చకపోతే చంపేస్తారా? అని ప్రశ్నించారు.

**శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయింది!:**

మరోవైపు... కాకాణి గోవర్ధన్ పై 14 కేసులు పెట్టారని.. కావలిలో వైసీపీ కార్యకర్తలపై దాడి చేశారని.. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారని జగన్ మండిపడ్డారు. అసలు ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్ లో షేర్ చేస్తే కేసులు పెడతారా..? ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు..? అని ప్రశ్నించిన జగన్.. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.

**లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే!:**

ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన లిక్కర్ స్కామ్ కేసు నేపథ్యంలో జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూమ్ లలో మద్యం అమ్ముతున్నారని.. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు మద్యం అమ్ముతున్నారని జగన్ మండిపడ్డారు.

ఇదే సమయంలో... మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారని.. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్ కే చేరుతున్నాయని.. పరిశ్రమలు నడుపుకోవాలన్నా, ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయని.. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలని జగన్ విమర్శించారు.

**కాలేజ్ రోజులను గుర్తుపెట్టుకుని పగ తీర్చుకుంటున్నారు!:**

కాలేజ్ రోజుల్లో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కొట్టారని.. చంద్రబాబు గుర్తు పెట్టుకున్నారని జగన్ అన్నారు. కాలేజ్ రోజుల్లో అందరూ ఉడుకు రక్తం మీద ఉంటారని.. అది గుర్తు పెట్టుకుని ఆయన కొడుకు మిథున్ రెడ్డిని జైల్లో పెట్టారని తెలిపారు. ఇదే సమయంలో... తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే ఆయనపైనా చంద్రబాబు కేసు పెట్టించాడని అన్నారు.

**మూడేళ్ల తర్వాత వచ్చేది మా ప్రభుత్వమే!:**

ఈ సందర్భంగా... ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు చంద్రబాబు అని మొదలుపెట్టిన జగన్... కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుందని.. అప్పుడు మా ప్రభుత్వమే వస్తోందని అన్నారు. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, ఆయన అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతామని.. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదని జగన్ హెచ్చరించారు.

చాలామంది అధికారులు అప్పటికి రిటైరైపోతామ్.. వీఆరెస్ తీసుకుంటామ్.. విదేశాలకు పారిపోతామ్ అని అనుకోవచ్చు కానీ.. సప్త సముద్రాల అవతల ఉన్నా.. వారు చేసిన పనులను చట్టం ముందు పెడతామని జగన్ స్పష్టం చేశారు. వారందరికీ శిక్ష పడేలా చేస్తామని పునరుద్ఘాటించారు.

# విశాఖ, విజయవాడల్లో లులు మాల్స్.. చంద్రబాబు ప్రభుత్వానికి ఎదురుదెబ్బ!

లులు మాల్స్‌కు భూ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విశాఖపట్నంలో బిడ్డింగ్ నిర్వహించకుండా బిడ్డింగ్ నిర్వహించడాన్ని సవాల్ చేస్తూ పాకా సత్యనారాయణ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విజయవాడలో కూడా లులు మాల్‌కు భూమి కేటాయింపును చేర్చాలని పిటిషనర్ కు హైకోర్టు సూచించింది. ఆ తర్వాతే పిటిషన్ ను విచారిస్తామని కేసును వచ్చేవారానికి వాయిదా వేసింది.లులు మాల్స్‌కు భూ కేటాయింపులపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విశాఖ నగరంలో షాపింగ్ మాల్ ఏర్పాటుకు సంబంధించి 13.5 ఎకరాలను తక్కువ ధరకు రాష్ట్ర ప్రభుత్వం లులు సంస్థకు కేటాయించబోతుందని పేర్కొంటూ పాకా సత్యనారాయణ అనే వ్యక్తి పిల్ దాఖలు చేశారు. ఈ పిల్ పై విచారణ జరగా, పిటిషనర్ తరపున న్యాయవాది అశోక్ రామ్ వాదనలు వినిపించారు. లులు సంస్థకు 2018లో బిడ్డింగ్ ద్వారా భూములు కేటాయించారని, 2019 నవంబరు 8న అప్పటి వైసీపీ ప్రభుత్వం భూ కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. బిడ్లు ఆహ్వానించకుండా, సంస్థ చైర్మన్ ప్రతిపాదన మేరకు సీఆర్జెడ్ నిబంధనలు ఉల్లంఘించి ఆ సంస్థకు భూములు కేటాయించారని వివరించారు.విజయవాడలో కూడా లులు సంస్థకు భూమి కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సూత్రప్రాయంగా అంగీకరించిందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఈ వివరాలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, విజయవాడలో లులు గ్రూపునకు భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీవోను కూడా సవాల్ చేయాలని పిటిషనర్‌కు సూచించింది. ఈ పరిణామంతో హైకోర్టులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి షాక్ తగిలినట్లేనని అంటున్నారు. చంద్రబాబు గత ప్రభుత్వంలో విశాఖలో లులు మాల్ ఏర్పాటుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ఆ సంస్థ హైదరాబాద్ కు తరలిపోయింది. ఇక ఏడాది క్రితం కూడా విశాఖలో లులు మాల్ ఏర్పాటుకు ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇక హైకోర్టులో పిటిషన్ దాఖలు అవడంతో లులు మాల్స్ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది.

# సిగాచీ పరిశ్రమ పేలుడు.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

గల కారణాలను అన్వేషించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. భానూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలు పటిష్ఠంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీవారి ఆలయం ముందు రీల్స్ చేస్తే కఠిన చర్యలు... టీటీడీ వార్నింగ్

తిరుమల శ్రీవారి ఆలయం ముందు రీల్స్ చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) హెచ్చరించింది. ఆలయ పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇటీవల కొందరు ఆలయం వద్ద, పరిసర ప్రాంతాల్లో రీల్స్ చిత్రీకరిస్తున్నారని టీటీడీ దృష్టికి వచ్చింది.

టీటీడీ అధికారులు ఈ చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఇలాంటి చర్యలు భక్తి వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని, భక్తులకు అసౌకర్యం కలిగిస్తాయని వారు పేర్కొన్నారు. ఎవరైనా శ్రీవారి ఆలయం లేదా ఇతర టీటీడీ ఆలయాల వద్ద రీల్స్, వెకిలి చేష్టలతో వీడియోలు వీడియోలు, షార్ట్స్ చిత్రీకరించినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని టీటీడీ స్పష్టం చేసింది. భక్తులంతా ఆలయ నియమాలను పాటించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# పరిగిలో కాంగ్రెస్ పాదయాత్ర..

- మొదటి పేజీ తరువాయి

శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు. శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ ముందుకు సాగారు. పాదయాత్ర పూర్తైన తర్వాత రాత్రి పల్లె నిద్ర చేయనున్నారు. శుక్రవారం (ఆగస్టు 01) ఉదయం శ్రమదానం చేసిన అనంతరం మధ్యాహ్నం పార్టీ నేతలతో భేటీ అవుతారు. అదేరోజు మెదక్ జిల్లా అందోల్ లో సాయంత్రం పాదయాత్ర కొనసాగుతుంది. ఉదయం అక్కడే శ్రమదానం చేసిన తర్వాత.. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో, 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్?లో, 4న కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పాదయాత్ర చేపట్టనున్నారు. జులై 31 గురువారం నుంచి ఆగస్టు 4 వరకు మొదటి విడత జనహిత పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో సమావేశం ఉంటుంది. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో కార్యక్రమాలు ముగిశాక రెండో విడతగా పాదయాత్ర, శ్రమదానాలు ఆగస్టు 8 నుంచి యథావిధిగా కొనసాగుతాయని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది... సిద్ధంకండి

- మొదటి పేజీ తరువాయి

ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తాను చెప్పే మాటలకి, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

దమ్ముంటే, నిజాయతీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది మంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

# జగన్ నెల్లూరు పర్యటనపై హోంమంత్రి అనిత స్పందన

- మొదటి పేజీ తరువాయి

చూపిస్తున్నా రని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు. ఇవాళ జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు.


ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

# జగన్ పర్యటనలో తొక్కిసలాట.. కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా మెయిన్ రోడ్డుపైకి చేరుకున్నారు. పోలీసులు బారికేడ్లు పెట్టినా, ప్రయోజనం లేకపోయింది. వైసీపీ కార్యకర్తలు అలాగే ముందుకు తోసుకురావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ఏపీ హోంమంత్రి అనిత్ ఇప్పటికే ఆరా తీశారు. శాంతిభద్రతలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఔషధ గని అదే మన మహేంద్ర గిరి




**సీ కే న్యూస్ కోటబొమ్మాళి,శ్రీకాకుళం జిల్లా,ప్రతినిధి, జామి గోవిందరావు.జూలై 31,**
శ్రీకాకుళం జిల్లా మందస–ఒరిస్సా సరిహద్దులలోనీ దట్టమైన అటవీప్రాంతంలో కనిపించే ఎత్తు అయిన పర్వతం మహేంద్రగిరి.ఇక్కడ అడవుల్లో ఏనుగులు ,పులులు,జింకలు, నెమలలు,కొండచిలువలు అనేకరకాల జంతువులు కనిపిస్తాయి.ఇక్కడ అనేకరకాల ఔషధ వృక్షాలు ఉన్నాయి. దాదాపు 1200 వృక్ష జాతులు కు చెందిన ఔషధ వన మూలికలు ,మొక్కలు ఉన్నట్లు ఒడిశా జీవవైవిధ్య మండలి అధ్యయనంలో తేలిందని పలువురు చెబుతున్నారు. ఈ ఔషధ వృక్ష జాతి వల్ల మానవ శరీరంలో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని చెబుతున్నారు.

# తిరుమల యాత్రికులకు అల్పాహారం వితరణ



**పలమనేరు జూలై 31 సి కె న్యూస్:** తమిళనాడు క్రిష్ణగిరి కి చెందిన పాదయాత్రీకులు తిరుమలకు వెళుతూ పలమనేరు మార్గమధ్యంలో పలమనేరు కు చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ ద్వారా పూల గుచ్చం మరియు అల్పాహార ప్యాకెట్లను అందుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తిరుమల యాత్ర అతి పవిత్రం అని ఇటువంటి యాత్ర చేసే సందర్భంలో భక్తులకు బాసటగా నిలిచిన మధుమోహన్రావు సేవలు అమోఘమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

మధుమోహన్రావు మాట్లాడుతూ వేలకొద్ది సేవా కార్యక్రమాలు చేశానని దేవుడు నాకు శక్తి ఇచ్చినన్ని రోజులు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

ఈ కార్యక్రమంలో తిరుమల పాదయాత్రీకులు మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత, పరంజ్యోతి



**జూలై 31 (సీ కే న్యూస్) చేగుంట:**బాధిత కుటుంబానికి పరంజ్యోతి ఆర్థిక సాయం చేగుంట. చేగుంట మండల కేంద్రానికి చెందిన బండి రాములు తల్లి, బండి ఏలవ్వ మరణించిన విషయం తెలుసుకున్న ఒక సంఘ సేవకులు, కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సాయంగా దహన సంస్కారాల నిమిత్తం పరంజ్యోతి 3000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రాములు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, సోమరాజు, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు, తదితరులు పాల్గొన్నారు

# కులం పేరుతో దుషించవద్దు, చట్ట రీత్యా నేరం

**తాసిల్దార్ షేక్ కరీమ్**

**జూలై 31 (సీ కే న్యూస్ ) చేగుంట**కుల,లింగ,వర్ణ వివక్ష,చట్ట రీత్యా నేరమని స్థానిక తహశీల్దార్ షేక్ కరీమ్ అన్నారు నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.



కార్యక్రమానికి తహసీల్దార్ షేక్ కరీం, ఎంపీడీఓ ఆనంద్, హెడ్ కానిస్టేబుల్ మురళి, పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం,ప్రతీ నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని, ప్రజలకు రాజ్యాంగం, కల్పించిన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మనుష్యులు అందరూ సమానమని, కుల, వర్ణ,వివక్ష,సరి కాదని, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించిందని అన్నారు. ఒకప్పుడు కుల, వివక్ష,,విర్రవీగే దని, అంటరానితనం, బలహీన వర్గాల బ్రతుకులు దుర్భరం అయ్యేవి అని, భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదని అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని, ప్రజలు చైతన్యవంతం అయ్యారని, ఇది శుభ పరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజ్యాంగం మహిళలకు,పురుషులకు,సమాన హక్కులు కల్పించిందని, లింగ, వర్ణ వివక్ష సరి కాదని అన్నారు. కుల, లింగ, వర్ణ వివక్ష చట్ట రీత్యా నేరమని, వివక్ష చూపిన వారి పై చట్ట పరమైన అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఈఓ నాగభూషణం, పంచాయితీ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలేరు విద్యాభివృద్ధికి 470 కోట్లు

- **"పేద పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం"**
- **తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి**



**సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు/పాలేరు/జులై 31.**పాలేరు నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. "పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు%ౌ% వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాలకు శంకుస్థాపన**
కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. "ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది" అని మంత్రి అన్నారు.

**76 మంది బాలికలకు సైకిళ్లు**
పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. "పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళ్లు అందిస్తాం" అని తెలిపారు.

**లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు**
ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. "పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

**విద్యా రంగానికి 470 కోట్ల రూపాయలు**
"గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి 470 కోట్ల రూపాయల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది" అని మంత్రి వివరించారు.

**వ్యక్తిగతంగా సహాయం చేస్తానని హామీ**
"ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు.

**విమర్శలపై ఘాటు వ్యాఖ్యలు**
"పూర్వ ప్రభుత్వ పరిపాలన వల్లే ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుందని మంత్రి వ్యాఖ్యానించారు.

# ఫుట్ పాత్ పై షెడ్ తొలగించాలని మెమో రాండం.

- **జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన షెడ్డు నిర్మాణం తొలగించాలి.**
- **సెప్టిక్ ట్యాంక్ ను కబ్జా చేశారని ఈవో కి విన్నవించిన నాయకులు.**
- **సమస్యను పరిష్కరిస్తానని తెలియజేసిన గ్రామపంచాయతీ ఈవో.**
- **ఈవో దృష్టికి తీసుకెళ్లిన ఆటో యూనియన్ జేసీ వివిధ సంఘాల పార్టీల నాయకులు**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,**
భద్రాచలం పట్టణం లోని కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా గ్రామ పంచాయతీ భద్రాచలం వారు టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు దాన్ని పక్కనే సెప్టిక్ ట్యాంక్ పైన కొంత మంది కబ్జా చేసి షెడ్ నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని పలు ప్రజా సంఘాల పార్టీల నాయకులు ఆటో యూనియన్ జెఎసి నాయకులు ఈవో దృష్టికి తీసుకెళ్లారు గత 30 సంవత్సరాలకు పైచిలుకు ఆటో స్టాండ్ నిర్మాణం ఉందని ఆ ఆటో అడ్డాని నమ్ముకొని వందల మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని దాని పక్కనే ఈమధ్య కాలంలో గ్రామపంచాయతీ వారు టాయిలెట్స్ రూములు ఏర్పాటు చేశారని దాని పక్కన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఉన్న దానిపైన కొంతమంది కబ్జాదారులు ఆర్థికంగా స్థిరపడిన వాళ్లు రేకుల షెడ్డు ఏర్పాటు చేసి ఫ్రూట్స్ వగైరా వ్యాపారం చేస్తున్నారని ఈవో దృష్టికి తీసుకెళ్లారు అంతేకాకుండా టాయిలెట్స్ పక్కనే ఫ్రూట్స్ అమ్మడం వలన ఈగలు దోమలు ఆ పండ్ల పైన వాడుతున్నాయని ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని వారు ఈవో దృష్టికి తీసుకెళ్లారు ప్రజలు అక్కడ ఆగి ఆటో ఎక్కే పరిస్థితి ఉందని వాళ్లని కూడా ఎక్కనియ్యకుండా చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వ భూమి ఫుట్ పాత్ సెప్టిక్ ట్యాంక్ ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని వారు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసుని కోరారు గ్రామపంచాయతీ ఈవో స్పందించి పరిశీలించి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాన్ని తీసే విధంగా చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు ఈ మెమోరాండం ఇచ్చిన వారిలో ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ శంకర్ వివిధ ప్రజా కుల పార్టీ నాయకులు పూనెం కృష్ణ దొర మునిగేళ్ల శివ ప్రసాద్ శెట్టి రాజారత్నం పూ నెం ప్రదీప్ సాధన పల్లి సతీష్ పెళ్ళాం నరేష్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కిరణ్ స్టార్ ప్లెక్సీ వార్షికోత్సవ వేడుక.

- **నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఇద్దరికీ 50 కేజీల బియ్యం వితరణ.**





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),జులై 31,** వార్షికోత్సవం, పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు మనకి ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేయడం, నిరుపేదలకు, యాచకులకు ఒక పూట కడుపు నింపినవారము అవుతామని స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్డు నందు ఉన్న కిరణ్ స్టార్ ఫ్లెక్స్ 13వ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ముందుగా శ్రేయోభిలాషులు, మిత్రుల సమక్షంలో షాపు వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు 25 కేజీలు చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా స్టార్ ఫ్లెక్స్ కిరణ్ మాట్లాడుతూ... 2012 లో నిఖిత హాస్పిటల్ పక్కన స్టార్ ఫ్లెక్స్ షాప్ ను స్థాపించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల రీత్యా 3 సంవత్సరాల క్రితం షాప్ ను పాంచ్ జన్య సూపర్ మార్కెట్ పక్కకు మార్చడం జరిగింది. షాప్ ఎక్కడ ఉన్నప్పటికీ స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అనే అభిమానంతో... 13 సంవత్సరాల నుంచి ఆధార అభిమానాలు చూపిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు. రానున్న రోజుల్లో వ్యాపార అభివృద్ధి తో పాటు, సమాజ సేవలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరాల రవి, మీసాల గోపి, పావురాల హరీష్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ మిషన్ గడువును జూన్ 2026 వరకు పొడిగించాలి :ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని స్మార్ట్ సిటీ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పెంచాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వన్ని కోరారు. గ్రేటర్ వరంగల్, కరీంనగర్ నగరాల్లో ఇంకా పూర్తి కాకపోయిన పనుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ నగరంలో కొన్ని పనులు పూర్తయ్యేలోపు స్మార్ట్ సిటీ మిషన్ గడువు ముగిసి పోయిందని దీంతో నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు అందడంలేదన్నారు. ఈ నేపథ్యంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువును జూన్ 2026 వరకు పొడిగించాలని అన్నారు.

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు రాతపూర్వక సమాధానంలో వివరాలు వెల్లడించారు. స్మార్ట్ సిటీస్ మిషన్ ఇప్పటికే మార్చి 31, 2025న ముగిసిందని, ఇకపై పొడిగింపు ఉండదని తెలిపారు. ఇంకా మిగిలిన పనులను ప్రతి నగరంలో ఉన్న ప్రత్యేక సంస్థలు (%ూూం%) ద్వారానే పూర్తి చేయాలని తెలిపారు.

ప్రస్తుతానికి గ్రేటర్ వరంగల్‌లో రూ.1,800 కోట్లలో రూ.1,386 కోట్ల విలువైన 119 పనులు పూర్తయ్యాయి. ఇంకా రూ.415 కోట్లతో 40 పనులు జరుగుతున్నాయి. కరీంనగర్‌లో రూ.1,094 కోట్లలో రూ.979 కోట్ల విలువైన 49 పనులు పూర్తయ్యాయి. రూ.115 కోట్లతో 12 పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ..స్మార్ట్ సిటీ ద్వారా పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలియజేశారు. మిషన్ గడువు పూర్తి అయినప్పటికీ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నగరాల్లో మిగిలిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

# డాక్టర్ లక్ష్మన్న దశదిన కర్మకు హాజరైన వలిగొండ మండల ప్రజలు అభిమానులు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ లక్ష్మన్న సేవలు మరువలేనివి ఆయన 1980 సంవత్సరం అప్పటి టైములో ఆర్ఎంపీ డాక్టర్లు మాత్రమే ఉండేవారు అప్పుడు ఎంబిబిఎస్ చదువు చదివి మండల కేంద్రంలో హాస్పిటల్ ప్రారంభించి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే మహోన్నతమైన వ్యక్తి అని మండల ప్రజలు కొనియాడినారు .వడిగొండ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ డాక్టర్ వలె ఉన్న వ్యక్తి అనారోగ్యం కారణం వలన ఆయన మృతిచెందినారు.

వారి దిశ దిన కర్మకు ఈరోజు వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అభిమానులు మండల నాయకులు ఓలిగొండ మండల ప్రజలు అధిక సంఖ్యలో హైదరాబాదులోని ఎం కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో డాక్టర్ లక్ష్మన్న దిశదినకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మన్న కుటుంబ సభ్యులు కొడుకులు కోడళ్ళు మనుమలు మనుమరాలు మండల ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో



పాల్గొని అనే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు...






- ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి..
- సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్) జూలై 31,** సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు.

జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్థకత చేకూరుతుందన్నారు.

గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు.

సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ...**

జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు.

ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు.

జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు.

ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజలు సామాజిక బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జర్వం లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- కూసుమంచి మండలం కేంద్రంలోని, ఆయుర్వేద, యునానీ, హోమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై- 31:** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయుర్వేద, యునానీ, హోమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి. సేవలు, మందుల అందుబాటు, సూచిక బోర్డు, వైద్య సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ప్రసూతి కాన్పుల గది, అపరేషన్ థియేటర్ పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.

ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

గర్భిణిల కాన్పుల గదిలో కావాల్సిన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను అదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు.

ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వైద్యాధికారులు డా. సాయికుమార్, డా. లక్ష్మిలోహిత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ క్రీడా రంగానికి మంచి భవిష్యత్తు

- నూతన క్రీడా విధానంతో మారనున్న క్రీడారంగ ముఖచిత్రం
- సీఎం రేవంత్ గారి ఆలోచనల ప్రతిరూపమే నూతన క్రీడా విధానం
- రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




**సి కె న్యూస్ ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగము సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు.

తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటము ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.

దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అందజేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత విస్తరించబోతున్నాయని

వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు.

ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని,

రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**సి కె న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం పట్టణంలో ఇటీవల మరణించిన యల్లంకి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.


అనంతరం జూలూరుపాడు గ్రామ పంచాయతీ చెందిన నవభూమి, ఆంధ్రప్రభ విలేకరులు మోదుగు ఆదమ్, ప్రభాకర్ తండ్రి మోదుగు రాజయ్య అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఖమ్మం పట్టణంలోని కార్తీక్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారుఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు" స్వయంగా ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ క్రమంలో వారి యొక్క యోగ క్షేమాలను గిరిబాబు గారు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామ పంచాయతీలోని పెద్ద హరిజనవాడ గ్రామానికి చెందిన గొడ్ల వెంకటేశ్వర్లు ని హాస్పిటల్లో పరామర్శించారు

అనంతరం కొణిజర్ల మండలం ఉప్పలచలక గ్రామానికి చెందిన భూక్యా హరిబాబు గారిని ఖమ్మం పట్టణంలోని ప్రశాంతి హాస్పిటల్లో పరామర్శించారు

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా, బీఆర్ఎస్ మండల నాయకులు భూక్యా దేవిలాల్ నాయక్, తాళ్లూరి రామారావు, రామకృష్ణ పోతురాజు కృష్ణ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది..?



- పెండింగ్ లో ఉన్న హైవే విస్తరణ పనుల పూర్తికి తీసుకుంటున్న చర్యలేంటి..?
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఇచ్చిన కనెక్షన్లు ఎన్ని..?
- 2020 నుంచి చిన్న పరిశ్రమల మూసివేతకు కారణాలను గుర్తించారా..?

**సి కె న్యూస్ ప్రతినిధి:** ఢిల్లీ: తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల్లో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.. గురువారం మూడు అంశాలపై ప్రశ్నించారు. జాతీయ రహదారులతో పాటు.. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై ) కనెక్షన్లు, సూక్ష్మ మరియు మధ్యస్థ పరిశ్రమల మూసివేతకు కారణాలపై ప్రశ్నించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే లు వేరువేరుగా లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారు.

జాతీయ రహదారులకు సంబంధించి.. సంబంధిత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిస్తూ.. భారత్ మాల పరియోజనలో భాగంగా.. 2017లో దేశవ్యాప్తంగా 34,800 కి. మీ. జాతీయ రహదారుల నిర్మాణాన్ని రూ. 5.35 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో 20,070 కి. మీ ఇప్పటికే నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1,719 కి. మీ. మేరా నిర్మాణాలకు గాను.. 874 కి. మీ. పూర్తయినట్లు చెప్పారు. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్నిచోట్లా సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు.

ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై) పురోగతిపై కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి.. సమాధానమిస్తూ.. పేద వయోజన మహిళలకు డిపాజిట్ రహిత ఎల్ పీ జీ కనెక్షన్లను అందించే లక్ష్యంతో 2016 లో ప్రారంభించామని, 8 కోట్ల కనెక్షన్ల లక్ష్యాన్ని సెప్టెంబర్ లో సాధించామని తెలిపారు. మిగిలిన అర్హులైన పేదల కోసం.. 2021లో చేపట్టిన ఉజ్వల 2.0 ద్వారా 2022 డిసెంబర్ లో 1.60 కోట్ల కనెక్షన్ లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ నెల ఒకటో తేదీ నాటి గణాంకల ప్రకారం 10.33 కోట్ల పీఎంయువై కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని మహిళలు కట్టెల పొయ్యిని వీడేలా చేసి, శ్వాసకోశ ఇబ్బందులను దూరం చేసి, వారి జీవితాల్లో ఈ పథకం గణనీయ ప్రభావం చూపిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2019-20 లో 1,48,480 కనెక్షన్లు, ఉజ్వల 2.0 కింద 2023- 24 లో 32,890, ఈ ఏడాది ఇప్పటివరకు 336 కనెక్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు.సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే సమాధానం ఇస్తూ... సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ( ఎంఎస్ఎంఈ ) రిజిస్ట్రేషన్ పోర్టల్ 2020లో ప్రారంభమైనట్లు తెలిపారు. పరిశ్రమలు, సంస్థల ద్వారా..దేశ వ్యాప్తంగా 28.49కోట్ల మంది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పొందారని, తెలంగాణకు సంబంధించి 2020- 21 లో 1.63 లక్షల మంది, 2025 -26కు సంబంధించి 1.23 లక్షల మంది ఉన్నట్లు గణాంకాలు తెలిపారు. జిడిపిలో ఎగుమతి వాటా 2023 - 24 లో 45. 73 శాతం ఉందని, నకిలీ రిజిస్ట్రేషన్, కంపెనీ యజమాని మార్పు.. తదితర కారణాలతో 0.15 శాతం చిన్న తరహా పరిశ్రమలు మూతపడినట్లు వివరించారు.

# తల్లిని కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్ )జూలై 31,** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన.. టేకులపల్లి మండలం మొక్కంపాడు తండకు చెందిన బానోత్ నాన్కు అనే మహిళ మృతి చెందడంతో విషయం తెలుసుకున్నా ఏ జె ఆర్ ఎస్ టీం సభ్యులు.అజయ్, జమల్, రవి , సందీప్ నివాళులు అర్పించారు. ఆమె ఆత్మ శాంతి కలగాలని ఆశీస్తూ, మృతురాలి భర్త వెంకన్నకు,ఇద్దరు ఆడపిల్లలు చిన్నారులకు ఆర్థిక సహాయం చేసారు.



## పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

- అనుమతి లేకుండా ఇండ్లమధ్య మసీదు ఏర్పాటు ఇబ్బంది
- పాత మసీదుకు బదులు అతి సమీపంలోనే నూతన మసీదు నమాజ్ లకు అనుకూలం
- విలేకరుల సమావేశంలో బాధితుడు మహమ్మద్ మహబూబ్ అలీ




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై 31 :** ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా లేదా ఉర్దూ మదర్సా, లేదా కమ్యూనిటీహాల్ నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని అదే గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ ఆలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ... పాత మసీదులో నమాజ్ లు చేసుకోవడానికి సరిపడా స్థలంలేక ఇండ్ల మధ్యలో మా ఇంటిని ఆనుకొని ఉండడం వల్ల అసౌకర్యంగా ఉన్నదని భావించి గొల్లగూడెం ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు కలిసి అతిసమీపంలోనే కేవలం 150 అడుగుల దూరంలో నూతన మసీదు ఏర్పాటు చేసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకుంటున్నారన్నారు. అదే గ్రామంలో ప్రార్థనల కొరకు మరొక మసీదు కూడా ఉందని తెలిపారు. కానీ సరైన స్థలం లేకపోయినా, ఇండ్లమధ్య ఇబ్బంది ఉంటుందన్నా కూడా పాత మసీదులో అనుమతి లేకుండానే మసీదు నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి విషయం మసీదు కమిటీ, ముస్లిం పెద్దలకు తెలిపామన్నారు. భారీ శబ్దాలు, కొత్త వ్యక్తులు జమాతులుగా పదుల సంఖ్యలో భక్తి ప్రసంగాలు చేస్తుంటారు. వాటి ద్వారా చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని అడిగినందుకు దౌర్జన్యంగా మాట్లాడుతున్నారు, మా విన్నపాన్ని మన్నించడంలేదు, మాకు మనశ్శాంతి లేకుండా పోయిందని చివరికి, పోలీసులు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని పేరుతో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని వేడుకున్నారు. నిరుపేదలమైన మాకు ఈ ఇల్లు తప్ప వేరే ఇల్లు లేదు, ఇంటిని వదలి వెళ్లి వేరే చోట ఇల్లు కొనుక్కునే స్తోమతలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదు నిర్మించుకోవాలంటే గొల్లగూడెం గ్రామం పక్కనే ఉన్న 72 ఎకరాల్లో వక్ఫ్ బోర్డు స్థలంలో విశాలమైన ప్రదేశంలో కూడా మసీదును నిర్మించుకోవచ్చున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**సికే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం. బంది పురుషోత్తం/** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీకి చెందిన బిక్షపతి గత కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.ం

## టేకులపల్లిలో ముమ్మరంగా వాహన తనిఖీలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) జూలై 31,**టేకులపల్లి మండల కేంద్రమైన బోడు క్రాస్ రోడ్ సెంటర్లో గురువారం పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సోమవారం నుంచి మొదలు కావడంతో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారి అయినా కొత్తగూడెం ఇల్లెందు మార్గమధ్యలో టేకులపల్లి బోడు క్రాస్రోడ్ లో పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు ఎవరూ ఆశ్రయం కల్పించరాదని, అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి.

- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే.
- మానవతా దృక్పథంతో పనిచేయాలి.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**సికే న్యూస్ ప్రతినిధి ములుగు**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వైద్యాధికాలకు సూచించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు.

దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు.

రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం

డి సి హెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు అంతే లేదా...?

- అనుమతులకు మించి కమర్షియల్ భవనాలు...
- సెలవు దినాల్లో గుట్టుగా స్లాబ్ ల నిర్మాణాలు...
- విచ్చలవిడిగా బహుళ అంతస్థుల అక్రమ నిర్మాణాలు..
- కళ్ళముందే నిర్మాణాలు.. తెలిసినా అటువైపు వెళ్లని అధికారులు..

**ఆదిభట్ల, జులై 31 సికే న్యూస్ ప్రతినిధి** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోతోందని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డు కోవలసిన అధికారులు అమ్యామ్యాలకు మరిగి ఎదో ఒక సాకులు చెపుతు అక్రమ నిర్మాణాదారులకు వత్తాసు పలుకుతున్నారు. దీంతో మున్సిపాలిటీ అదాయానికి భారీ స్థాయిలో గండిపడుతుంది. ఆదిభట్ల, మంగళపల్లి లలో అధికారుల అండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఆదిభట్లలో టీసీఎస్ సంస్థతో పాటు పలు వ్యాపార సంస్థలు ఉండడంతో అందులో పని చేసే ఉద్యోగస్తులు ఉండేందుకు ఇక్కడ భారీ సంఖ్యలో హాస్టళ్లు ఏర్పాటవుతున్నాయి. జీ ప్లస్ టూ అనుమతులు తీసుకొని అదే స్థాయిలో నిర్మాణం చేపడితే తమకు గిట్టుబాటు కాదని భావిస్తున్న నిర్మాణదారులు పరిమితులకు మించి 4, 5, 6 అంతస్థుల కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతి ఇచ్చిన దానికన్నా ఎక్కువ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవలసిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక మంగళపల్లి, ఆదిభట్ల టీసీఎస్ పరిధిలో పదుల సంఖ్యలో ఇంజనీరింగ్ పీజీ కళాశాలలు, వ్యాపార సముదాయాలు ఉండడంతో ఇక్కడ కూడా అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోంది. బిల్డర్లు సిండికేట్ గా ఏర్పడి అన్ని తామే చూసుకుంటామని అధికారులను మేనేజ్ చేస్తామని చెబుతూ ప్లాట్ల ఓనర్లకు భరోసా ఇస్తూ అక్రమ నిర్మాణాలను కానిచ్చేస్తున్నారు. ఒక్కో బిల్డర్ రెండు నుండి మూడు బిల్డింగ్ లను మించి నిర్మాణాలు చేపడుతున్నారు. సెలవుదినాల్లో పని కానిచ్చేస్తున్నారు.. సెలవు దినాల్లో అక్రమార్కులు తమ పనికనిచ్చేస్తున్నారు. ఆ సలహా కూడా అధికారుల సూచనల మేరకే తాము స్లాబ్ ల నిర్మాణాలను సెలవు దినాల్లో గుట్టుగా కొనసాగిస్తున్నట్లు నిర్మాణ దారులు పేర్కొనడం అధికారుల తీరుకు అద్దం పడుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆదివారాలు, పండుగల సెలవుల్లో నిర్మాణాలు చేపడుతుండడంతో అధికారులకు తెలిసిన అటువైపు వెళ్లకుండా ఏదో ఒక సాకు చెబుతూ తప్పించుకుంటున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పరిమితులకు మించి సెలవు దినాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని అంటున్నారు.







అక్రమార్కులకు అధికారుల వత్తాసు... అక్రమ నిర్మాణ దారులకు ఆదిభట్ల మున్సిపల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు అంటున్నారు. కళ్ళముందే అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్న తీరుతో నిబంధనలకు పాతరేస్తూ విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఉన్న స్థలానికి, కడుతున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. స్థలం తక్కువైనా, సెట్ బ్యాక్ లు, ఫైర్ సేఫ్టీ లాంటివి ఏమీ లేకుండానే 5, 6 అంతస్థుల కమర్షియల్ నిర్మాణానికి ఏమాత్రంతగ్గేది లేదంటున్నా అక్రమార్కులు. ఇంతా జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తమకు అందేది తమకు సమయానికి దక్కుతుందన్న భావనలో కట్టుకుంటే పోయేది ఏముంది పోనీలే అంటున్నారు అధికారులు... అక్రమ నిర్మాణదారులకు గురించి పిర్యాదు చేస్తే తమ దృష్టికి రాలేదని, నోటీసులు పంపుతాం అని వివరణ ఇస్తున్నారని ప్రజలు అరోపిస్తున్నారు. కొందరైతే తమ ఇండ్ల పక్కన జరుగుతున్న నిర్మాణదారులు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేస్తున్నారని పిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంపై పిర్యాదు దారులు నిరాశకు గురవుతున్నారు. ఎవరికేం పోయేది లేకున్నా మున్సిపల్ ఆదాయానికి మాత్రం భారీగా గండి పడుతుంది. ఇదిలా ఉంటే స్లాబ్ స్లాబ్కు రెటు కట్టి మరి పెద్ద సార్ డబ్బులు వసులు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు డబ్బులకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలకు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణదారులకు వత్తసు పలుకుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో లేదో.. వేచి చూద్దాం అంటున్నా.. స్థానికులు...

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## సిగాచీ.. ఎంత మోసం.. ఎంత వంచన? పరిహారం ఎక్కడ?

సంగారెడ్డి జిల్లాలో జరిగిన సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో యాభై ఆరు మంది కార్మికులు చనిపోయారు. ఇందులో 46 మంది కార్మికులకు సంబంధించిన మృతదేహాలు, అవశేషాలు దొరకగా, మరో ఎనిమిది మందికి సంబంధించిన ఆనవాళ్లు కూడా లభించలేదు. సిగాచీ పరిశ్రమ యాజమాన్యంతో పాటు ప్రభుత్వం కూడా ఆ ఎనిమిది మంది చనిపోయి ఉంటారని ప్రకటించింది. అయితే సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే కాకుండా ఉత్తర్ ప్రదేశ్, బీహార్, ఒడిశాకు చెందిన కార్మికులు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాదస్థలాన్ని సందర్శించి మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు.

**డెత్ సర్టిఫికెట్లు కూడా...**


అందుకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కూడా అంగీకరించి తాము కోటి రూపాయలు మృతి చెందిన వారి కుటుంబాలకు చెల్లిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా తమ పరిశ్రమ తరుపున వైద్యసాయం అందిస్తామని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కోటి రూపాయల పరిహారం చెల్లించలేదు. అయితే కొందరికి మాత్రం పదిహేను లక్షల రూపాయలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆచూకీ లభించని ఎనిమిది మందికి సంబంధించిన వారికి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదు. ప్రమాదం జరిగి నెల రోజులవుతున్నా ఇంతవరకూ పరిహారం చెల్లించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అగ్రిమెంట్ పై సంతకం చేయించుకుంటూ...**

మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఇటు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోవడం లేదని, అటు ప్రభుత్వం కూడా ప్రమాదం జరిగి ఇన్ని రోజులవుతుండటంతో దాని ఊసే మరిచిపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై ఏర్పాటయిన నిపుణుల కమిటీ ఇప్పటి వరకూ ప్రభుత్వానికి నివేదిక అందచేయలేదు. ప్రమాదానికి గల కారణం పాత మిషనరీ అని కార్మికులు చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకూ సిగాచీ పరిశ్రమ యాజమాన్యానికి సంబంధించి ఈ ఘటనలో ఎవరినీ అరెస్ట్ చేయకపోవడంపై విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పైగా మృతి చెందిన కార్మికుల కుటుంబాలలో కొందరికి పదిహేను లక్షలు ఇచ్చి వారిచేత అగ్రిమెంట్లపై సంతకం కూడా సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పెట్టించుకుందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలని కార్మికుల కుటుంబాలు కోరతున్నాయి.

**గాయపడిన వారికి...**

ప్రమాదంలో గాయపడిన వారు కోలుకుంటున్నారు. మూడు నెలల పాటు పరిశ్రమను మూసివేస్తున్నట్లు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం ప్రకటించింది. అయితే గాయపడిన వారికి ఇంత వరకూ వారు కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తారన్న దానిపై కూడా యాజమాన్యం క్లారిటీ ఇవ్వలేదు. ప్రమాదం జరిగినప్పుడు మాత్రం హడావిడి చేసి తామే అంతా చూసుకుంటామన్న సిగాచీ పరిశ్రమ యాజమాన్యం తర్వాత మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదన్నవిమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. యాజమాన్యం తప్పుకు కార్మికుల కుటుంబాలు బలవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



# రెటీనా మీద వయసు దెబ్బ

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు.

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. కంట్లోకి కాంతి ప్రవేశించటం ద్వారానే సమస్త ప్రపంచం కనిపిస్తుంది. కంటి వెనకాల ఉండే రెటీనా చేసే పని ఇదే. దీని మధ్య భాగమే మాక్యులా. ఇది రెటీనాలో 2% మాత్రమే ఆక్రమిస్తుంది గానీ మెదడులో చూపునకు సంబంధించి పనుల్లో 50% పాలు పంచుకుంటుంది. రెటీనా మిగతా భాగం మొత్తం దృశ్యాన్ని చూపిస్తే.. మాక్యులా స్పష్టమైన చూపును ప్రసాదిస్తుంది. ఉదాహరణకు– పుస్తకం ముందేసుకున్నామనుకోండి. చూడటానికి మొత్తం పుస్తకమంతా కనిపిస్తుంది గానీ చదువుతున్నప్పుడు అక్షరాల మీదే దృష్టి సారిస్తాం కదా. అవి స్పష్టంగా కనిపించటానికి తోడ్పడేది మాక్యులానే. రంగురంగుల దృశ్యాలు సవివరంగా కనిపించటానికి తోడ్పడే కోన్స్ కణాలూ దీనిలోనే పెద్ద మొత్తంలో ఉంటాయి. అందుకే దీనికి రక్త ప్రసరణా ఎక్కువ అవసరమవుతుంది. వయసు మీద పడుతున్నకొద్దీ ఇది క్షీణిస్తూ రావటమే సమస్యగా పరిణమిస్తుంది. అందుకే దీన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులా డీజనరేషన్ (ఏఎండీ లేదా ఏఆర్ఎండీ) అంటారు.

### ఏంటీ సమస్య?

రెటీనాలో పది పొరలుంటాయి. అన్నింటికన్నా వెనక ఉండేది రెటినల్ పిగ్మెంట్ ఎపిథిలియం (ఆర్పీఈ). దీని ముందుభాగంలోనే రాడ్స్, కోన్స్ కణాలుంటాయి. తక్కువ కాంతికి స్పందించే రాడ్స్ రాత్రి చూపునకు తోడ్పడతాయి. ప్రకాశవంతమైన కాంతికి స్పందించే కోన్స్ కణాలు పగటి దృశ్యాలకు కీలకం. మాక్యులా క్షీణతలో కోన్స్ దెబ్బతింటాయి కాబట్టి దృశ్యక్షేత్రంలో మధ్య భాగం మసకబారుతుంది. చుట్టుపక్కల దృశ్యాలు మాత్రం బాగానే కనిపిస్తాయి. ఉదాహరణకు– ముల్లులతో కూడిన గడియారం వంక చూస్తున్నారనుకోండి. అంకెలు కనిపిస్తుంటాయి గానీ ముల్లులు కనిపించవన్నమాట. రంగులూ అంత స్పష్టంగా కనిపించవు.

### రెండు రకాలు

మాక్యులా క్షీణతలో పొడి (డ్రై), తడి (వెట్) అని రెండు రకాలున్నాయి. సాధారణంగా 90% మందిలో పొడి రకమే కనిపిస్తుంది. మిగతా 10 శాతం మందిలో తడి రకం కనిపిస్తుంది. పొడి రకం నెమ్మదిగా ముదురుతూ వస్తుంది. అందువల్ల క్రమంగా చూపు తగ్గుతూ వస్తుంది. అదే తడి రకంలో ఉన్నట్టుండి చూపు తగ్గుతుంది.

**పొడి రకం:** రక్త ప్రసరణ తగ్గటం, వాపు ప్రక్రియ (ఇన్ఫ్లమేషన్) ప్రేరేపితం కావటం వల్ల ఆర్పీఈ కణాలు దెబ్బతినొచ్చు. వృద్ధాప్య ప్రక్రియలో భాగంగానూ ఇవి క్షీణించొచ్చు. దీంతో అక్కడ పసుపుపచ్చ ముద్దలు (డ్రుసెన్స్) ఏర్పడతాయి. మాక్యులా క్షీణతకు బీజం ఇవే. డ్రుసెన్స్ క్రమంగా ఒకదాంతో మరోటి కలుస్తూ రావటం వల్ల చూపు తగ్గటం ప్రారంభమవుతుంది. మొదట్లో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మధ్యస్థ దశలో చీకట్లో సరిగా కనిపించకపోవచ్చు. తుది దశలో లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. మరోవైపు షడ్భుజి ఆకారంలో ఉండే ఆర్పీఈ కణాల అమరిక మారిపోయి, చిందరవందరగా అవుతాయి. ఇవి ఒకదాని మీదికి మరోటి చేరినప్పుడు మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. అనంతరం కణాలు చనిపోవటం వల్ల ఆ భాగం నునుపుగా అవుతుంది. దీంతో అదంతా తెల్లగా అవుతుంది. ఈ స్థితిలో చాలావరకూ చూపు దెబ్బతిని పోతుంది.

**తడి రకం:** ఆర్పీఈ కణాలు చనిపోవటం వల్ల అక్కడ మరమ్మతు ప్రక్రియ మొదలవుతుంది. దీనికి రక్తాన్ని సరఫరా చేయటానికి కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. కాకపోతే ఇవి చిట్లటం.. వీటిల్లోంచి ద్రవం, రక్తం లీక్ కావటమే సమస్యగా పరిణమిస్తుంది. లీక్ అయిన రక్తం గూడుకట్టి హఠాత్తుగా చూపు తగ్గిపోతుంది.

### లక్షణాలు, సంకేతాలు

మాక్యులా క్షీణతలో చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. చివరికి పూర్తిగా చూపు పోతుంది. తొలిదశలో వస్తువులు వంకరగా.. చిన్నగా లేదా పెద్దగా కనిపిస్తుంటాయి (మెటామార్ఫా ప్సియా). సమస్య ముదురుతున్నకొద్దీ మధ్యభాగంలోని దృశ్యాలు మసక బారుతూ వస్తాయి (స్కోటోమా). తడిరకంలో మధ్యలోని దృశ్యాలు కనిపించటం హఠాత్తుగా ఆగుతుంది.

చీకటి గదిలోకి వెళ్లినప్పుడు కళ్లు ఆ వెలుగుకు అలవాటు పడటానికి ఎక్కువ సమయం పట్టటం.

రంగులు సరిగా కనిపించకపోవటం. అంతా నలుపు, తెలుపు మాదిరిగా కనిపించటం.

వస్తువుల అంచులు స్పష్టంగా తెలియక పోవటం.

పడుకున్నప్పుడు కంట్లో లైట్లు వెలుగుతున్నట్టు అనిపించటం.

కంటి ముందు ఏవో తిరుగుతున్నట్టు, కదులు తున్నట్టు భ్రాంతి కలగటం.

అందరికీ అన్ని లక్షణాలు ఉండాల్సిన పనిలేదు. కొందరికి కొన్నే ఉండొచ్చు. ఇలాంటివి గమనిస్తే మాక్యులా క్షీణించి ఉండొచ్చని అనుమానించాలి.

### నిర్ధారణ ఎలా?

మాక్యులా క్షీణతను గుర్తించటానికి లక్షణాలే కీలకం. దీన్ని అనుమానిస్తే ముందుగా చూపు ఎలా ఉంది? రంగులు కనిపిస్తున్నాయా? లేదా? అనేవి పరీక్షిస్తారు. ఆమ్సలర్ గ్రిడ్ పరీక్ష కూడా చేస్తారు. ఇందులో అడ్డం, నిలువు గీతలతో కూడిన గ్రిడ్ను చూడమంటారు. మామూలుగానైతే గీతలు తిన్నగా కనిపించాలి. కానీ ఏఎండీ గలవారిలో గ్రిడ్ మధ్యలో గీతలు చెదిరిపోయినట్టుగా, వంకరటింకరగా కనిపిస్తాయి. అనంతరం కళ్లలో చుక్కల మందు వేసి, రెటీనా విప్పారిన తర్వాత.. ఆఫ్తల్మోస్కోపీ, స్లిట్ల్యాంప్ పరీక్షలు చేస్తారు. వీటితో చాలావరకూ సమస్య బయటపడుతుంది.

ఓసీటీ: మాక్యులా క్షీణతను నిర్ధారించటానికి ఆక్యులర్ కొహెరెన్స్ టోమోగ్రామ్ (ఓసీటీ) పరీక్ష కీలకం. ఇదే ప్రామాణికం. ఇది 3డీలో రెటీనా చిత్రాలు తీస్తుంది. ఇందులో కణాలు చనిపోయినచోట రెటీనా పలుచగా అవటం, కొత్త రక్తనాళాలు ఏర్పడటం, రక్తం గూడు కట్టడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో సమస్య ఎక్కడుందో, ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తాయి. ఇప్పుడు యాంజియోగ్రామ్తో కూడిన ఓసీటీ పరీక్ష (ఓసీటీఏ) కూడా అందుబాటులో ఉంది. ఇది రెటీనాలోని పొరలను విడివిడిగా చిత్రాలు తీసి చూపిస్తుంది. దీంతో సమస్య మరింత స్పష్టంగా బయటపడుతుంది.

ఫ్లోరోసీన్ యాంజియోగ్రఫీ: ఓసీటీతోనూ సమస్య స్పష్టంగా తేలకపోతే ఇది అవసరమవుతుంది. ఇందులో సూది సాయంతో రక్తనాళం ద్వారా వర్ణద్రవ్యాన్ని పంపించి, ఫండస్ కెమెరాతో వేగంగా రెటీనా చిత్రాలు తీస్తారు. కొత్త రక్తనాళాలు ఎక్కడ లీక్ అవుతున్నాయి? ఎంత రక్తం లీక్ అవుతోంది? వంటి వివరాలు తెలుస్తాయి. ఇది జబ్బును నిర్ధరించటానికే కాకుండా.. లేజర్ చికిత్సతో లీక్ అవుతున్న రక్తనాళాలను మూసేయటానికీ వీలు కల్పిస్తుంది.

ముప్పు కారకాలు ఇవీ

వయసు: ప్రధాన కారణం ఇదే. యాభై ఏళ్ల లోపువారిలో మాక్యులా క్షీణించే అవకాశం చాలా తక్కువ. అదే 50-60 ఏళ్ల వయసువారిలో ప్రతి 200 మందిలో ఒకరికి క్షీణించొచ్చు. 60-70 ఏళ్లవారిలో ప్రతి వంద మందిలో ఒకరికి.. 70-80 ఏళ్లవారిలో వంద మందిలో ఇద్దరికి తలెత్తే అవకాశముంది. అదే 80 ఏళ్లు దాటితే ప్రతి వంద మందిలో 12 మందికి రావొచ్చు.

**చర్మం రంగు:** అదృష్టం కొద్దీ పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనకు మాక్యులా క్షీణత ముప్పు తక్కువ. ఎందుకంటే ఇది ముదురు, నలుపు చర్మం గలవారికన్నా తెల్ల చర్మం గలవారికి ఎక్కువగా వస్తుంది.

**పొగ తాగటం:** ఈ అలవాటు గలవారికి ఆరు రెట్లు ఎక్కువగా మాక్యులా క్షీణించే అవకాశముంది.

**ఇతర కారణాలు:** అధిక రక్తపోటు నియంత్రణలో లేకపోవటం, రక్తనాళాల్లో కొవ్వు పూడికలు ఏర్పడటం, చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, ఊబకాయం, కొవ్వు పదార్థాలు.. ముఖ్యంగా మాంసాహారం ఎక్కువగా తినటం, ఎండలో ఎక్కువగా తిరగటం, జన్యువుల వంటివీ కారణం కావొచ్చు.

### చికిత్స ఏంటి?

పొడి మాక్యులా క్షీణతను పూర్తిగా నయం చేయలేం. కానీ ముదరకుండా చూడొచ్చు. ఇందుకు పోషకాల చికిత్స మేలు చేస్తుంది. విటమిన్ సి, విటమిన్ ఇ, జింక్, రాగి, ల్యూటిన్, జియోగ్జాంతిన్తో కూడిన మాత్రలను రోజుకు ఒకటి చొప్పున ఆరు నెలల పాటు వేసుకోవాల్సి ఉంటుంది.

తడి మాక్యులా క్షీణతకు యాంటీవెజ్ఎఫ్ మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని సూది ద్వారా కంటి లోపలికి ఇస్తారు. ఇవి అసాధారణ రక్తనాళాల సంఖ్యను తగ్గిస్తాయి. ద్రవం, రక్తం ఎక్కువగా లీక్ కాకుండానూ చూస్తాయి. గూడు కట్టిన రక్తాన్ని కరిగిస్తాయి. కొందరికి లేజర్ సాయంతోనూ కొత్త రక్తనాళాలు మూసుకుపోయేలా చేయొచ్చు. దీంతో చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. గూడు కట్టిన రక్తం కరగటం వల్ల అంతకు ముందున్న చూపూ తిరిగి వస్తుంది.

### నివారించుకోవచ్చా?

ముందు నుంచే ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటిస్తే మాక్యులా క్షీణించకుండా కాపాడుకోవచ్చు. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది సమతులాహారం తినటం. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఆహారంలో విటమిన్ సి, ఇ, ల్యూటిన్, జియాగ్జాంతిన్, జింక్, రాగితో కూడిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

మాంసాహార కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలతో కూడిన చేపలు వంటివి తినటం మంచిది.

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చొద్దు. ఒకవేళ అలవాటుంటే మానెయ్యాలి.

ఎక్కువగా ఎండలో తిరిగేవారు యూవీ ప్రొటెక్టెడ్ కళ్లద్దాలు ధరించాలి.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయం, బొజ్జ తగ్గించుకోవాలి. 80 ఏళ్లు దాటినవారు ఓసీటీ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరైనా మాక్యులా క్షీణత గలవారుంటే సంతానాన్ని కనే ముందు జన్యు కౌన్సెలింగ్ తీసుకోవాలి.

# వాణీకపూర్ నెవ్వర్ బిఫోర్ హాట్ లుక్ వైరల్



'వార్' బ్యూటీ వాణీ కపూర్ ఫ్యాషన్ సెన్స్ నేటితరానికి స్ఫూర్తి. నటన, డ్యాన్స్, ఫిట్‌నెస్ లేదా మోడలింగ్ ఏ కోణంలో చూసినా వాణి కపూర్ ని వేలెత్తి చూపలేం. తన అద్భుత నటనా నైపుణ్యంతో పాటు ఫ్యాషన్ సెన్స్, ప్రత్యేకమైన శైలి అందరికీ ఒక ప్రేరణ. పక్కింటి అమ్మాయి లుక్ అయినా బికినీ లుక్ అయినా వాణీ ప్రత్యేకత గురించి యూత్ మాట్లాడుతుంది. తాజాగా వాణి కపూర్ బాడీకాన్ దుస్తులు ధరించి వంపులను ఆవిష్కరించిన తీరు హాట్ టాపిక్ గా మారింది. స్ట్రాపీ స్లీవ్‌లు, %ఖ%-నెక్‌లైన్ టాప్ ధరించి బ్లాక్ కలర్ గాగుల్స్ తో వాణీ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తోంది. క్యూట్ అండ్ హాట్ పర్ఫెక్ట్ ఫ్యూజన్ లుక్ ఇది. ప్రస్తుతం ఈ గెటప్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. వాణీ ప్రతిసారీ లుక్ పరంగా వైవిధ్యం కోసం పాకులాడుతుంది. అంతేకాదు ఇటీవల పూర్తిగా సైజ్ జీరో లుక్ లోకి మారిపోయాక ఆరోగ్యం ఫిట్ నెస్ పరంగాను ఈ బ్యూటీ చాలా ప్రయాసలు పడుతోందని అర్థమవుతోంది. వాణీ ఇటీవల బ్యాక్ టు బ్యాక్ మూడు పాన్ ఇండియా చిత్రాల్లో వాణీ నటిస్తోంది. 2013లో రొమాంటిక్ కామెడీ చిత్రం 'శుద్ధ్ దేశీ రొమాన్స్'లో తన సినీ రంగ ప్రవేశం చేసిన వాణీ ఉత్తమ అరంగేట్ర నాయికగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకుంది. ఆ తర్వాత బేఫిక్రే చిత్రంలో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో ఆహా కళ్యాణం లో నటించినా కానీ సినిమా డిజాస్టరైంది. తెలుగుకు ఈ భామ సూట్ కాలేదని విమర్శల పాలైంది. ఆ తర్వాత యాక్షన్ చిత్రాలైన వార్ - బెల్ బాటమ్ లలో వానీ నటనకు ప్రశంసలు అందుకుంది. రొమాంటిక్ కామెడీ చిత్రం 'చండీగఢ్ కరే ఆషికి'లో లింగమార్పిడి మహిళగా అద్భుత నటనతో మరోసారి నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఈ చిత్రంలో వాణీ పోషించిన పాత్ర అన్ని వర్గాల దృష్టిని ఆకర్షించింది. అలాగే లింగమార్పిడి అమ్మాయి పాత్రను పోషించిన ఏకైక ప్రముఖ బాలీవుడ్ నటిగా రికార్డులకెక్కింది. ఈ చిత్రంలో ఆమె అద్భుతమైన నటనకు ఇండస్ట్రీ వర్గాల నుంచి బోనస్ ప్రశంసలు కురిసాయి. 'చండీగఢ్ కరే ఆషికి' , షంషేరాలోను అద్భుతంగా నటించింది. దినేష్ విజన్ ప్రాజెక్ట్ ... అషిమ్ అహ్లువాలియాతో అలాగే మరొకటి నిఖిల్ అద్వానీ ప్రొడక్షన్స్ తో సినిమాలు చేస్తోంది. ఇటీవల పలువురు దర్శకులు వినిపించిన కథలు విన్న వాణీ వాటికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉందిట.


## సాక్షి మాలిక్ యొక్క అద్భుతమైన క్లిక్‌లు





నలుపు రంగులో ఉన్న నియా శర్మ ఫోటోలు దవడ పడిపోయాయి

## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్ బ్లాస్ట్



టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది.

ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. "నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు.%%" అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విషయానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్ సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఆ షో ద్వారా ఆమె మాస్ ఆడియెన్స్‌లో తన ప్రత్యేకతను చూపించింది. ఆ తర్వాత కొన్ని స్పెషల్ షోలు, ఈవెంట్ హోస్టింగ్, గ్లామర్ ఫోటోషూట్లతో తనదైన గుర్తింపును క్రియేట్ చేసుకుంది.

అషు రెడ్డి స్పష్టంగా తెలుసుకొని ప్రయాణిస్తున్న విషయమేమిటంటే గ్లామర్ ద్వారా క్రేజ్ తెచ్చుకుంటే దానిని మెయింటైన్ చేయడమే అసలైన ఆర్ట్. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ చూస్తేనే తెలుస్తుంది.. ప్రతీ ఫోటోలో ఓ థీమ్ ఉంటుంది, ఒక ఫీల్ ఉంటుంది. ముఖ్యంగా స్టైలింగ్, మేకప్, పోజింగ్, డ్రెస్సింగ్ డిజైన్ అన్నిటిలోనూ ఎంతో కేర్ తీసుకుంటుంది. మొత్తానికి, అషు రెడ్డి ఈ తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది.